COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 06.12.2015
విజయవాడ

# ట్రూఅప్ ఛార్జీలను ఇఆర్‌సి తిరస్కరించడం పట్ల సిపియం హర్షం

ట్రూఅప్ ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై ఏడు వేల కోట్ల రూపాయల భారం వేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ తిరస్కరించడం హర్షనీయం.

ట్రూఅప్ ఛార్జీల భారాన్ని వినియోగదారులపై వేయకుండా ఇటీవల ట్రాన్స్‌కోను ఆదేశించడమేగాక శనివారంనాడు డిస్కమ్‌లకు కూడా అదేరీతిన ఇఆర్‌సి ఉత్తర్వులివ్వడం రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది. వ్యవసాయ విద్యుత్ నిమిత్తం అయిన ఖర్చును తాను భరించవలసిందిపోయి విద్యుత్ వినియోగదార్లపై వేయాలని ప్రభుత్వం ప్రతిపాదిండం అన్యాయం. అంతేగాక గతంలో తిరస్కరించిన ఇంధన సర్‌ఛార్జి సర్దుబాటు (ఎఫ్ఎస్ఎ) వేరే రూపంలో ప్రజలనుండి వసూలు చేయాలని ప్రభుత్వం ప్రయత్నించింది. వాటిని వమ్ము చేస్తూ ఇఆర్‌సి తీర్పునివ్వడం ముదావహం. ప్రజలపై ఎడాపెడా భారాలు వేసే వివిధ ప్రతిపాదనలను ప్రభుత్వం ఇప్పటికైనా విరమించుకోవాలి.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి